ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 12 | జూన్ | 2024


## సహజ ఎరువులకే ప్రాధాన్యం



మెయిన్ పేజీలో

# సిఎం ఆదేశాలు బేఖాతరు

## ధరణి సమస్యలు పట్టించుకోని అధికారులు,సిబ్బంది



### ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్

**ప్రజాపక్షం/కరీంనగర్:** ధరణి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించినప్పటికీ లక్షకు పైగా ఫైల్స్ ఒకా పెండింగ్‌లోనే ఉన్నాయని ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మార్చి ఒకటి నుంచి 17 వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ద్వారా ధరణి సమస్యల అర్జీలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చినప్పటికీ వారు తగు చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమె ంటు ఎన్నికల నో టిఫికేషన్ వచ్చిన సంధర్భంగా స్పె షల్ డ్రైవ్ ఆపి సా మాన్య పద్ధతిలోని ఫైల్స్ పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ అవి జరగలేదన్నారు. మే 13 పోలింగ్ తర్వాత రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి జూన్ 4 లోపు ధరణి సమస్యలన్నీ పరిష్కరించాలని ఆదేశాలిచ్చినా అమలు కాలేదన్నారు. ఆ విషయం రాకుండా రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. సీఎం ఆదేశించిన అధికార యంత్రాంగం బేఖాతరు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి ప్రోగ్రాంను కుట్రతో ఏర్పాటు చేసిందని, అందులో రెవెన్యూ శాఖ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్నవారు వేల ఎకరాల భూములను గుంజుకునే ప్రయత్నం చేశారన్నారు. ధరణి పోర్టల్ ద్వారా లేని పోని సమస్యలు సృష్టించి 22 లక్షల ఎకరాల భూములను సమస్యాత్మకంగా తయారు చేశారన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ అధికారులు సహకరించడం లేదన్నారు. నాలుగేళ్లలో వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి ధరణి సమస్యలకు పరిష్కారంచూపించాలనికోరారు. బోయినిపల్లి చంద్రయ్య, బాపు రెడ్డి, రామ్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## ప్రజాపాలన ముద్దు

### నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో అధికారుల పాలన పోవాలి ప్రజాపాలన రావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రం మున్సిపల్ ఛాంబర్స్ కార్యవర్గ సమావేవం మంగళవారం ఛాంబర్స్ కార్యాలయంలో జరిగింది.రాష్ట్రంలో మున్సిపల్ చైర్మన్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 చట్టాన్ని తీసుకొచ్చి పురపాలక సంఘాల కౌన్సిల్స్‌ను నిర్వీర్యం చేసిందని అధికారలన్నీ అధికారులకు అప్పగించి పాలకవర్గాలను పూర్తిస్థాయిలో నిరుపయోగంగా మార్చిందన్నారు. కౌన్సిల్ ఉనికినే ప్రశ్నార్ధకంగా మారిందని ఇదేవిధంగా కొనసాగితే మున్సిపల కౌన్సిల్స్‌నుకేవలం నామినేట్ చేసుకోవడం ఉత్తమ మార్గం అవుతుందన్నారు.కేంద్రంలోని రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు ఇందిరామ్మ రాజ్యం రావాలని స్థానిక సంస్థల బలోపేతం చేయాలని 73.74 రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి స్థానిక సంస్థలకు అన్ని అధికారులు కల్పిస్తే దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ సర్కార్ మున్సిపల్ పురపాలకు సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారులకు అధికారులను బదిలాయించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పురపాలక 2019 చట్టాన్ని సవరించి అధికారాలను మున్సిపల్ కౌన్సిల్ కు సిడియంఎ కు అప్పగించాలని దేశంలో ఇతర రాష్ట్రాల ఉన్న విధానంగానే మున్సిపల్ కౌన్సిల్ కి అధికారాలు కొనసాగించాలని ఆయన కోరారు.పురపాలక సంఘాల చైర్మన్ లకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు.అన్ని అధికారాలు అప్పగించాలని కోరారు. అన్ని అధికారాలు అప్పగించాలని వెన్ రెడ్డి రాజు కోరారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస ప్రభు త్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చైర్మన్లలో ఒక మంచి ఉత్సాహం ఒరవడి నెలకొందని చట్టంలో మార్పులు తీసుకొస్తారని కౌన్సిల్ బలపడతాయని,పారదర్శకంగా పనిచేసేందుకు మరిన్ని సవరణలు జోడించాలని కూడా చైర్మన్లు అభిప్రాయపడుతున్నట్టు పేర్కొన్నారు. కలెక్టర్లకు, ఎడిషనల్ కలెక్టర్లకు కమీషనర్లకు అధికారాలు ఇవ్వడంతో కౌన్సిల్ ప్రమేయం లేకుండానే పురపాలక సంఘాల డబ్బులను ఇష్టను రీతిలో కేటాయిస్తూ పాలకవర్గాల ప్రమేయం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. త్వరలో రేవంత్‌రెడ్డి ని కలిసి సమస్యలన్నింటినీ విన్నవించాలని చాంబర్ సమావేశం నిర్ణయించింది.

## డిప్లొమాతో అద్భుత అవకాశాలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ర్యాంకర్లకు ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజగోపాల్ హాజరై మాట్లాడారు. పాలిటెక్నిక్ డిప్లొమా తో అద్భుత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.జీవితంలో త్వరగా ఉద్యోగంలో స్థిరపడే అవకాశాలు పాలిటెక్నిక్ ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. కంప్యూటర్ డిప్లొమా కోర్సుల గురించి వివరించారు. కోర్స్ ఏంపికనే ఉద్యోగంలో కీలకం అని అన్నారు. టెక్స్ టైల్ డిప్లొమా హెడ్ ప్రభాకర చారి మాటడుతూ టెక్స్ టైల్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, సృజనాత్మతను కోరుకునే వారు టెక్స్ టైల్ డిప్లొమా కోర్సు ను సెలెక్ట్ చేసుకోవచ్చని తెలిపారు. పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ మాట్లాడారు. మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడారు.పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్, మండల విద్యాధికారి దూస రఘుపతి, సభ్యులు గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, వాసాల హరిప్రసాద్, ఆంకారపు జ్ఞానోభా, కనుకుంట్ల తిరుమల, కొడం శ్రీనివాస్, దేవత ప్రభాకర్, దాసు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రూ.10వేలు వేతనం ఏది?




మెయిన్ పేజీలో

సిరిసిల్ల జిల్లాలోని డివో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి మధ్యాహ్న భోజన కార్మికులు మెమోరాండం ఇచ్చారు. పిల్లల మెస్ బిల్లులు డిసెంబర్ నుండి కోడిగుడ్ల బిల్లులు జనవరి నుండి వేతనాలు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. తక్షణమే చెల్లించాలని డిమాండు చేశారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ కట్ట రాజు రెడ్డి నడిపి నాన్న అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులు అవడంతో స్థానిక ఎమ్మెల్యే పవర్ రమారావు పటేల్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమన్న పండుగ

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని మొగిలి,గ్రామంలో మంగళవారం భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు.నాయక్ పోడ్,నిర్మల్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు పడకంటి మాధవరావు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన నాయక్ పోడ్ కులస్తుల ఆరాధ్య దైవం భీమన్న దేవుని భక్తిశ్రద్ధలతో పూజించి,ధూప దీప,నైవేద్యాలతో పూజలు నిర్వహించారు.పిల్లాపాపలను సల్లగా చూడాలని,ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ నిర్మల్ జిల్లా ఉద్యోగ సంఘాల సలహాదారుడు సిర్మొల్ల మారుతి,ఎంపిటిసి సిరిమొల్ల లక్ష్మణ్,పిఎస్‌హెచ్ఎం దిగంబర్,పడకంటి మోహన్, కుల పెద్దలు బాబు,శంకర్,విట్టల్,కాశీరం బాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారంలో పెండింగ్ నిధులను విడుదల చేస్తాం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హైదరాబాద్ లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి నిర్మల్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న స్థానిక సంస్థలు అయిన గ్రామ పంచాయతీ,మండల పరిషత్,జిల్లా పరిషత్ బిల్లులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి మేరకు వీలైంత త్వరగా అంటే వారం రోజుల లోపల నిధులు విడుదల చేయిస్తానని అన్నారు.వెంటనే సంబంధిత అధికారులకు ఆయా నిధుల విడుదల కోసం అదేశలను కూడా జారీ చేయడం జరిగింది.అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ అయ్యాక మొదటి సారిగా కలిసిన సందర్భంగా పత్తిరెడ్డి శాలువాతో సిరిసిల్ల రాజయ్య గారిని సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## ఆత్మీయ అభిమాని మృతి చెందడం బాధాకరం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రోడు ప్రమాదంలో ఆత్మీయ అభిమాని మృతి చెందడం చాలా భాధాకరమని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు.మామడ మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆనంద్ రావు సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.గ్రామంలో మంగళవారం నిర్వహించిన అంత్యక్రియలకు అయన హాజరయ్యారు.పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించా.కుటుంబ సభ్యులను పరామర్శించారు.అండగా ఉంటానని భరోసానిచ్చారు.

# ఊర చెరువులను గుర్తించి కబ్జాదారుల నుంచి రక్షించాలి..

**ప్రజాపక్షం/ మెట్‌పల్లి :** తెలంగాణ వ్యాప్తంగా ఊర చెరువులను గుర్తించి కబ్జాదారుల నుంచి రక్షించాలని టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 68 వేల చెరువులు గ్రామస్థాయిలలో వందల ఎకరంల సరిహద్దు శిఖములు చెరువు మీద నీటి నిల్వ ప్రాంత క్రింద భూమితో గొలుసుకట్టు అలుగుల భూమి కిలోమీటర్ల మేర గత కాకతీయ రాజుల పాలన నుండి 1650 సంవత్సరం నుండి మొదలుకొని స్వాతంత్రం వచ్చిన 1945 నుండి 1972 మధ్య కాలంలో ఉన్న చెరువులు నేడు లేవు. ప్రభుత్వ పరిపాలన వైఫల్యం ప్రతి గ్రామంలో చెరువులు భూదాహం గల వ్యక్తలకు ధరణి మహాలక్ష్మి వరములు అవుతున్నాయి. నాడు వంద ఎకరంల చెరువు నేడు 10 ఎకరవులు కూడా లేదు. చెరువులు కుంటలు కబ్జాకు గురవుతున్న ఎస్సారెస్ పీ అధికారులకు తాసీల్దారు అధికారులకు కలెక్టర్లకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చి చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకొని అధికారులు కబ్జాదారులకు సపోర్టుగా నిలుస్తూ అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు, సమస్త జీవులకు ఊపిరినిచ్చే చెరువులు కనుమరుగవుతుంటే. రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందో తలుచుకుంటేనే భయంగా ఉందన్నారు....ఇలాంటి పరిస్థితుల్లో మన చెరువులను మనం కాపాడుకొవాలి ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో తెలంగాణ యువత్ చర్లకుంట శిఖాలు హద్దులు ఏర్పాటు చేసి ఎఫ్.టి.ఎల్ హద్దులు ఏర్పాటు చేయాలని లేనియెడల నీటి కొరతలు ఏర్పడే పరిస్థితి ఉంటుంది. కాబట్టి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారుల పైన కఠిన చర్యలు తీసుకొని చెరువులను కుంటలను కాపాడాలని అన్నారు. అలాగే ప్రతి మండలానికి నాలుగు సర్వేలను ఏర్పటు చేసి పకడ్బందీగా శిఖం భూములు కాపాడాలని టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్ కోరారు.

## ఐటిఐలో ప్రవేశాలకు జూన్ 14 వరకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఐటిఐ లో ప్రవేశాలకు జూన్ 14 వరకు దరఖాస్తు తేది పొడిగించనైనదని ఐటిఐ ప్రిన్సిపల్ ఏ. నర్సింహాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 202425వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు తేదీ ఈ నెల 14 వరకు పొడిగించడం జరిగిందని, అభ్యర్థులు ఆన్ లైన్ వెబ్ సైట్ https://iti.telangana.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఆప్షన్లను ఎంచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ ఏ. నర్సింహాచారి ఆ ప్రకటనలో తెలిపారు.

## అక్షరాలతో రాజిల్లిన రాజర్షి రామోజీరావు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** విశ్వమానవాళిని అక్షరాలతో పాలించిన రాజేంద్రుడు రామోజీరావేనని తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నేరళ్ళ హన్మంతు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,ప్రముఖకవులు,డా.ఉప్పు కృష్ణం రాజు,పత్తి శివప్రసాద్,కళాకారులు,ల్యాబ్ టెక్నీషియన్లు పేర్కొన్నారు.తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో విజయ పాథలాజికల్ ల్యాబరేటరీ కార్యాలయంలో రామోజీరావు గ్రూపు సంస్థల అధినేత స్వర్గీయ రామోజీరావుకు సంతాపసభను నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,పువ్వులను సమర్పించి ఐదు నిమిషాలు మౌనం పాటించారు.శ్రద్ధాంజలిని ఘటించి,కవితాగానం,కవితాక్షర నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.విశ్వమానవాళి ప్రయోజనాలకోసం ప్రపంచ స్థాయిలో అమూల్యమైన సేవలు అందించిన రామోజీరావు యొక్క గొప్ప కీర్తిని కొనియాడారు.తెలుగు వారి సామాజిక రాజకీయ చరిత్రను ప్రభావితం చేసిన అజేయుడని,పద్మ విభూషణ్ పురస్కారం వరకు స్వశక్తితో ఎదిగి,ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని లక్షల కుటుంబాలకు అన్నదాతై నిలిచిన అసాయాన్యుడు రామోజీరావేనని అన్నారు.అంతర్జాతీయ జాతీయ రాష్ట్రీయ ప్రాంతీయ వార్తలను ఈనాడు పత్రిక,ఈటీవీల ద్వారా అక్షరానికి ఆయుధమై ప్రజాప్రయోజనాలే పరమావధిగా భావించిన విశ్వమార్గదర్శకుడని అన్నారు.ఈ టీవీ న్యూస్ ఛానల్ లో తెలుగువాట తొలినాళ్ళలో 24 గంటల వార్తాస్రవంతికి శ్రీకారం చుట్టిన దృశ్య దార్శనికుడని అన్నారు.ఈటీవీ భారత్,పలు భాషల్లో ఛానల్లను నడిపించిన నేటి కంప్యుటర్ మేధావియని వర్తమానాన్ని దాటి చూడగలిగిన దార్శనికుడని,ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడిన అక్షరయోధుడని,నిత్య ఉషస్సులను ప్రసరించే చల్లని భానుడని,ప్రపంచానికి ప్రియవచ్ఛల్లను రుచిచూపించారని అన్నారు.ఉషాకిరణ్ మూవీస్ ద్వారా అనేక చిత్రాలను నిర్మించిన భావినిర్మాతయని,నేటి ప్రపంచ కాలానికి అక్షర కారణజన్ముడని అన్నారు.ప్రముఖ కవులు తుమ్మల దేవరావు,పోలీస్ భీమేష్,కామారవు జగదీశ్వర్,శనిగారపు నాగరాజు,నాగారాం,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో గల బస్సు డిపో ముందర ధర్నా చేసి డిపో మేనేజర గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్య కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు రాక,పోకలు కొనసాగిస్తున్నారని,దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో,బస్సులు కొరత ఏర్పడడంతో ఉన్న బస్సుల్లో కిక్కిరిసిపోయిన జనంతో తల్లడిల్లి,ఊపిరి అడక సోమ్మసిల్లిపోతున్నారని,వృద్ధులు వికాలాంగులు చంటిపిల్ల తల్లులు,పురుషులు బస్సుల్లో ఎక్కువ రద్దీ ఉండడంతో సీట్లు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,కొన్ని సందర్భంలో సీట్ల కోసం కొట్టుకునే పరిస్థితి ఉందని చివరికి ఆర్టీసీ ఉద్యోగులపై కూడా అసభ్యకరమైన మాటలు దాడులు కూడా జరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.మహాలక్ష్మి పథకం ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటుకు 55లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారం,పడుతుంది ఎక్కువ ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.ఉన్న బస్సుల్లో కూడా కెపాసిటీ పరిమితికి మించి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఊపిరాడని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు.వెంటనే కొత్త బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆదుకోవాని ఆర్టీసీలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న, గంగామణి, లక్ష్మి, కవిత, విజయ, వసంత, తైసిన్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపెల్లి వయా చింతల్‌చందా ఆర్టీసీ సర్వీసు ప్రారంభం

**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** నిర్మల్ టు చింతల్ చందా వయా మునిపెల్లి బస్ సర్వీసు మంగళవారం నుండి ప్రారంభం అయింది.ఇకపై ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు ఒక ట్రిప్పు,సాయంత్రం 4.00 గంటలకు ఒక ట్రిప్పు చొప్పున పై సర్వీస్ నిరంతారాయంగా కొనసాగనుంది. ఎలక్షన్ ల అనంతరం ఈ బస్ సర్వీసును వేస్తామని డిఎం ప్రతిమా రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నేడు ఈ బస్ సర్వీను ప్రారంభమైనట్లు వారు తెలిపారు.అందుకు కృషి చేసిన నాయకులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత శిక్షణతో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రోడక్టివిటీ కౌన్సిల్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత ఉపాధి శిక్షణ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమలో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని ప్రాజెక్ట్ లీడర్ రాజేంద్ర అన్నారు. మంగళవారం పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ లో నమోదు అయినా కార్మికుల పిల్లలకు ఉచితంగా కేరీర్ గైడెన్స్, రెస్యూమ్ తయారీ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ఇంచార్జి రాజేంద్ర, ఎపిపిసి ప్రాజెక్ట్ ఇంచార్జి ప్రకాష్ లు హాజరై పలు సూచనలు చేసారు. భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్సులను, యాప్ ద్వారా ఉచితంగా శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.అనంతరం 238 మంది విద్యార్థుల కు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి రాజేంద్ర, ప్రకాష్, వంశీ కృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 21న హైదరబాద్‌లో మాదిగశక్తి సమావేశం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఈనెల 21 న హైదారాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు మాదిగశక్తి సమావేశం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. సమావేశంలో నిర్వచించే మాదిగశక్తి సుస్థిర లక్ష్యాల బ్రోచర్ ఆవిష్కరణ, రాష్ట్ర కమిటీ ఏర్పాటు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి హాజరు కావాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కాశీమ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు లను మంగళవారం హైదరాబాద్లో వేర్వేరుగా కలిసి ఆహ్వానించారు. విద్యార్థులు, యువతీ యువకులు, కార్మిక, కర్షకలు, కవులు, కళాకారులు మేదావులు, వివిధ మాదిగ సంఘాల నాయకులు హాజరై మాదిగ శక్తి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో మాదిగల వాటా కోసం రాజ్యాంగ బద్ధంగా నిర్వచించే కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సురేందర్ సన్ని కోరారు.

# ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రజలు తమ విద్యుత్ బిల్లులను ఆన్ లైన్ ద్వారా సైతం చెల్లించవచ్చని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు రోజురోజుకు గణనీయంగా పెరుగుతుందని, సాంకేతికతంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగా వివిధ మాధ్యమాల ద్వారా ఆన్ లైన్ చెల్లింపులను టీజీఎన్పీడీసీఎల్ సులభతరం చేసిందని అన్నారు .టిజిఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్, వెబ్ సైట్ www.tgnpdcl.com, గూగుల్ పే , ఫోన్ పే , పేటియం ద్వారా నెల వారీ విద్యుత్ బిల్లులు ఆన్ లైన్ లో చెల్లింపు చేయ వచ్చుని, గంటల తరబడి లైన్ లో నిలబడి విద్యుత్ బిల్లులు చెల్లించే దాని కంటే కేవలం రెండు నిమిషాల వ్యవధిలో మీ USC నెంబర్ ను నమోదు చేసి చిటికెలో మీ బిల్లులు చెల్లింపు చేసుకోవచ్చు అన్నారు. మే నెలలో 54360 వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా రూ. 8 కోట్ల 5 లక్షల 43 వేల మొత్తాన్ని చెల్లించారని, ప్రతి నెల ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు 20 శాతం పెరుగుతుందని అన్నారు. విద్యుత్ బిల్లుల కేంద్రాలకు వెళ్లకుండా కేవలం ఆండ్రాయిడ్ ఫోన్ తో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని, తద్వారా చెల్లింపు సులభతరం అవుతుందని, కట్టిన డబ్బుల పూర్వ వివరాలు కూడా తెలుసుకోవచ్చని, రశీదు కూడా పొందటం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిల్లు పైనే క్యూ ఆర్ కోడ్ ను ముద్రించడం జరుగుతుందని మొదట ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్ ) గా వరంగల్ సర్కిల్ కేంద్రంలో మట్టెవాడ ఈఆర్ఓ పరిధిలో ప్రారంభించడం జరిగిందని, త్వరలో పెద్దపల్లి సర్కిల్ లో కూడా ప్రారంభిస్తామని అన్నారు.మీకు అందించే బిల్లుపైనే క్యూ ఆర్ ముద్రించడం జరుగుతుందని ఆ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా మీ బిల్లు తాలూక సంబంధించిన వివరాలు, చెల్లించ వలసిన మొత్తం కనపడుతుందని తద్వారా వినియోగదారులు అట్టి మొత్తాన్ని చెల్లించవచ్చని అన్నారు.భవిష్యత్తు మొత్తం డిజిటల్ పెమెంట్స్ ద్వారానే అన్ని కార్యకలాపాలు సాగుతుంటాయని అన్నారు. విద్యుత్ బిల్లులను ఆన్ లైన్ ద్వారా చెల్లించిగలరని సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుదిరిన వేతన ఒప్పందం



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ (సిఐటియు), సుల్తానాబాద్ రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ కు మధ్యన మంగళవారం వేతన ఒప్పందం చర్చలు జరిగాయి, గత రెండు మాసాలుగా,ఫలు దపాలుగా జరిగిన చర్చల వేతన ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న వేతనంపై నెలకు 2500 రూపాయలు ప్రతి ఆపరేటర్లకు పెంచాలని, గతంలో ఉన్న బోనస్, పి.ఎఫ్, సర్వీస్ పే, బత్తలు, తదితరములు యధావిధిగా కొనసాగించాలని, ఈ ఒప్పందం తేదీ 17 మే 2024 నుండి 17 మే 16 మే 2026 వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని ఒప్పందం కుదిరింది . ఈ చర్చల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తాండ్ర అంజయ్య, నౌండ్ల బ్రహ్మచారి, ఓనర్స్ అసోసియేషన్. జిల్లా అధ్యక్షులు. తిరుపతి రెడ్డి. అసోసియేషన్ అధ్యక్షులు. ఎర్రవెల్లి పురుషోత్తమరావు, కార్యదర్శి. విజయ్ పాల్ రెడ్డి, కేశవరావు, రమేష్,సత్తయ్య,అర్జున్ రావు, గోపాల్ రావు,శ్రీనివాసరెడ్డి,ప్రసాద్ తదితరులు రైస్ మిల్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## రాముడిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి



ప్రజాపక్షం/పెగడపల్లి : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో గల సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేసి స్వామి వారి వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ప్రజలను స్వామివారు చల్లగా చూడాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, నాయకులు తదితరులున్నారు.

## కమీషన్లు ఇవ్వనందుకే పొన్నంపై ఆరోపణలు

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని ఎన్టీపిసి నుంచి తరలిస్తున్న ఫ్లై యాష్ ఓవర్ లోడ్ లారీలతో వెళ్తున్నాయని, ఇందులో మంత్రి పొన్నం ప్రభాకర్ హస్తం ఉందని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వంలో అక్రమ సంపాదనకు రుచి మరిగిన పాడి కౌశిక్‌రెడ్డి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతికి తావులేనందున , 35 ఏళ్ల రాజకీయ జీవిత చరిత్రలో డిసిఎంఎస్ చైర్మన్‌గా, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, ఎంపిగా , నేడు మంత్రిగా ఎదిగిన పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రవాణాశాఖలో పరిపాలన పూర్తి పారదర్శకంగా జరుగుతున్నందున తనకు కోట్ల రూపాయల కమీషన్లు ఇచ్చిన తర్వాతనే తన నియోజకవర్గం మీదుగా ఫ్లైయాష్ లారీలు వెళ్లాలని లారీ యజమానులను ఇబ్బంది పెట్టడం జరుగుతోందన్నారు. ఇట్టి విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా పరిగణించినందునే ఓర్వలేక పాడి కౌశిక్ రెడ్డి అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న ఇసుక దోపిడీ వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై స్పందించిన ట్రిబ్యునల్ కోర్టు ఇసుక తరలింపు నిలిపి వేయాలని తీర్పు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతూ లక్షల టన్నుల ఇసుక తరలించినప్పుడు నాటి రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామి అయిన కౌశిక్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు.

## మత్స్య సహకార సంఘ ఎన్నికలకు షెడ్యూల్ జారీ

ప్రజాపక్షం/కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర సహకార సంఘ ఎన్నికల అథారిటీ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘానికి మంగళవారం ఎన్నికల షెడ్యూల్ జారీ చేసింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో( రిజిస్టర్ నెంబర్ 8682)11 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికల కొరకు ఎన్నికల నోటీసు జారీ చేశారు. ఈ నెల 14న ఎల్ఎండిలోని మత్స్య అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను పరిశీలించనున్నారు. తదుపరి సాయంత్రం 5 గంటల తర్వాత నామినేషన్ల ఉపసంహరణకు అవకాశమిచ్చారు. అనంతరం అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయిస్తారు. నామినేషన్లకు గాను ఎస్సీ ఎస్టీలకు రూ.1000, బిసిలకు 2 వేలు, ఇతరులకు రూ.4 వేల చొప్పున నిర్ణయించారు. అధీకృత అధికారిచే కుల ధృవీకరణ పత్రం జత చేయాలని పేర్కొన్నారు. నామినేషన్ ఫీజు తిరిగి చెల్లించబడదని చెప్పారు. ఈ నెల 19న ఎల్ఎండిలోని మత్స్య అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని , పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందని, అనంతరం ఎన్నికల ఫలితాలు ప్రకటించబడునని తెలిపారు.

## కౌశిక్‌రెడ్డి ఒక బ్లాక్‌మెయిల్ స్టార్

### హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్



ప్రజాపక్షం/హుజూరాబాద్ : గత రెండు రోజులుగా హుజూరాబాద్‌లో ఫ్లైయాష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్‌రెడ్డిని చూసి సొంత పార్టీ నేతలు, స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎమ్మెల్యే పదవే తన ప్రవర్తన పట్ల సిగ్గు పడుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫ్లైయాష్‌పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్‌రెడ్డి ఆ ప్రాజెక్టు వ్యయం రూ.40 కోట్లు అయితే దాన్ని రూ.100 కోట్లుగా చిత్రీకరిస్తున్నాడని, కనీస అవగాహన లేని వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కేంద్ర సంస్థ అయిన ఎన్టీపిసి ద్వారా ఫ్లై యాష్ వస్తుందనే విషయం సైతం తెలియని ఎమ్మెల్యే అని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దానికి అనుమతి ఇచ్చిన తర్వాతనే వేస్ట్ మెటీరియల్ సరఫరా చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వానికి దానికి సంబంధం లేదని తెలుసుకోవాలన్నారు. స్వయంగా లారీల సంస్థ ఓనర్లు వీడియోలు పెట్టి మా పొట్ట కొట్టకండి.. రోజువారీ మాకు వచ్చే కనీస ఆదాయాన్ని దెబ్బతీయకండి అని బాధతో చెబుతున్నారని పేర్కొన్నారు. ఫ్లైయాష్‌కు వే బిల్ ఉండదనే కనీస పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రానైట్ , ఇసుక బండ్లు చెక్ చేసుకునే ఉద్యోగం చేసుకుంటే మంచిదని హితవు పలికారు. ఇకనైనా పద్దతి మార్చుకోవాలని, లేకపోతే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో సొల్లు బాబు, కొల్లిపాక శంకర్, సందమల్ల బాబు, వేముల పుష్పలత, లావణ్య, కాజీపేట శ్రీనివాస్, తిరుపతి, కొల్లూరి కిరణ్, సదయ్య, పొన్నగంటి మల్లయ్య, రమేష్, సాయిని రవి, రాజేశ్వర్‌రావు, రాధ, సుశీల, మహేశ్వరి, లక్ష్మి , కరిమ తదితరులున్నారు.

## పాఠ్యపుస్తకాలు వృథా చేయొద్దు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణం లో గత ఆదివారం నాడు నేను ఇచ్చిన పిలుపు మేరకు మీరు గత సంవత్సరం చదువుకున్న పాఠ్యపుస్తకాలు వృధా చేయకండి మరొకరు చదువుకునేందుకు దోహదపడండి అని తెలపడంతో దీనికి భారీ స్పందన లభిస్తుంది కేవలం 2. రోజుల్లో ఇప్పటివరకు 73. మందికి పుస్తకాలు అందించడం జరిగిందని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. దీనిలో మేం చేసినది ఏమీ లేదు ఇచ్చే వారి ఫోన్ నెంబర్ అడ్రస్ తీసుకోవడం జరుగుతుంది. అలాగే అవసరమైన వారి ఫోన్ నెంబర్ అడ్రస్ తీసుకుంటున్నాము అవసరమున్నవారికి వారి ఫోన్ నెంబర్ అడ్రస్ ఇచ్చి వాళ్ళ ఇంటికే పంపించడం జరుగుతుంది. ఇంకా ఎవరైనా పుస్తకాలు కావాల్సిన వారు మరి ఇచ్చేవారు మమ్మల్ని సంపాదించగలరని మా మనవి నేను గత 26 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు ఇన్ని రోజుల నుండి సహకరిస్తూ వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా వద్ద ప్రస్తుతం 6. తరగతి .7. తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పాఠ్యపుస్తకాలు కలవు అవసరం ఉన్నవారు మా సెల్ నెంబర్ కు. ఫోన్ చేయగలరు 9849271555 తుమ్మ రాజ్ కుమార్ కోరారు.

## 'బండి'కి కేంద్రమంత్రి పదవి పట్ల మున్నూరుకాపుల హర్షం

ప్రజాపక్షం/కరీంనగర్ : కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో మున్నూరుకాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ హోంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంఘం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమించిన నరేంద్ర మోడీ, అమిత్‌షాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బండి సంజయ్ ద్వారా దేశ, రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శులు నలువాల రవీందర్, చల్ల హరిశంకర్, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, పసుల మహిపాల్, హాస్టల్ ఇంచార్జి ముప్పిడి బాలకృష్ణ తదితరులున్నారు.

## విలేకరుల కృషి శ్లాఘనీయం



ప్రజాపక్షం/కరీంనగర్ : ప్రభుత్వానికి ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య వారధులుగా ఉంటూ వారి కష్టాలను, కన్నీళ్లను సర్కారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పత్రికా విలేకరుల కృషి శ్లాఘనీయమని కరీంనగర్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్ష్మణరావులు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురై కదలలేని స్థితిలో ఉన్న మైత్రి ఛానల్ ఫోటోగ్రాఫర్ నరేష్‌ను స్థానిక రెనె ఆసుపత్రిలో పరామర్శించారు. నరేష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ టీఎన్జీవోల సంఘం తరఫున రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. త్వరగా కోలుకుని మళ్లీ విధులు నిర్వహించే విధంగా చూడాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఆయన దయనీయ పరిస్థితిని గమనించి ప్రభుత్వ ఉద్యోగులకు వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేయాల్సిందిగా కోరారు. తక్షణమే స్పందించిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. టిఎన్జీవోస్ పట్టణ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామిలున్నారు.